
ప్రజాశక్తి
మంగళవారం 2 జులై 2024
5
విజయనగరం



డిసిసిబి సిఇఒగా ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్
జిల్లా కేంద్ర సహకార బ్యాంకు నూతన సిఇఒగా సిహెచ్ ఉమా మహేశ్వరరావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం జిల్లా ప్రజా పరిషత్ ఛైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావును ఆయన ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఎటువంటి ఒడి- దుడుకులు లేకుండా జిల్లా ప్రజలకు సెంట్రల్ బ్యాంక్ ద్వారా మెరుగైన సేవలు అందించాలని జెడ్‌పి ఛైర్మన్ సూచించారు.


జెడ్‌పి ఛైర్మన్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న సిఇఒ ఉమామహేశ్వరరావు

పండగలా పింఛన్ల పంపిణీ

పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు ● కంట్రోల్ రూం నుంచి పర్యవేక్షించిన కలెక్టర్


పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే అదితి గజపతిరాజు, కలెక్టర్ బిఆర్ అంబేద్కర్

ప్రజాశక్తి-విజయనగరం కోట
జిల్లా వ్యాప్తంగా ఎన్‌టిఆర్ భరోసా పింఛను మొత్తాల పంపిణీ కార్యక్రమం అన్ని గ్రామాలు, పట్టణాల్లో సోమవారం పండగ వాతావరణంలో జరిగింది. జూలై నెలకు సంబంధించి పెంచిన ఫింఛను మొత్తం రూ.4000 తోపాటు ఏప్రిల్, మే, జూన్ నెలలకు సంబంధించిన పెరిగిన ఫింఛను బకాయిలు రూ.3000 కలిపి ఒకే సారి రూ.7000 తమ చేతికి అందడంతో ఫించనుదారుల్లో ఆనందం వెల్లివిరిసింది. జిల్లాలోని అన్ని గ్రామాలు, వార్డుల్లో ఉదయం 6 గంటల నుంచే సచివాలయ సిబ్బంది, గ్రామాల్లోని ఇతర ప్రభుత్వ సిబ్బంది ఫించనుదారుల ఇళ్లకు వెళ్లి పింఛను మొత్తాలు అందించారు. సర్వర్‌లో చిన్నపాటి సాంకేతిక సమస్యలు తలెత్తడంతో అక్కడక్కడా కొంత జాప్యం జరిగింది. తొలిరోజు 96.71 శాతం పింఛన్లు అందజేసి, రాష్ట్రంలోనే విజయనగరం జిల్లా తొలిస్థానంలో నిలిచినట్లు కలెక్టర్ అంబేద్కర్ తెలిపారు.

జిల్లా కలెక్టర్ డా.అంబేద్కర్, డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ కళ్యాణచక్రవర్తి తదితరులు డిఆర్‌డిఎ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నుంచి జిల్లాలో ఫించన్ల పంపిణీని పర్యవేక్షించారు. కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్, జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ సహా జిల్లాలోని అందరు ఎమ్మెల్యేలూ తమ నియోజకవర్గాల్లో ఫించను మొత్తాల పంపిణీలో పాల్గొన్నారు. కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ నగరంలోని కంటోన్మెంట్ ప్రాంతంలోని చాకలివీధిలో స్థానిక ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజుతో కలసి పింఛను పంపిణీచేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్‌డిఎ పీడీ ఎ.కళ్యాణ్ చక్రవర్తి, మున్సిపల్ కమిషనర్ ఎం.మల్లయ్యనాయుడు, సహాయ కమిషనర్ తిరుమలరావు, తాహశీల్దార్ రత్నం, బొద్దల నరసింగరావు, శ్రీదేవి తదితర పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు. కోరుకొండ, మలిచర్ల పంచాయతీల్లో ఎమ్మెల్యే ఆధ్వర్యాన పింఛన్లు అందజేశారు. టిడిపి నాయకులు టి.రామారావు, కె.శివ, ఎస్.రామునాయుడు, ఎస్.పైడిరాజు తదితరులు పాల్గొన్నారు. బడుకొండపేట పంచాయతీ రామజోగి పేటలో టిడిపి నాయకులు పాశి అప్పలనాయుడు పింఛను మొత్తంతో పాటు స్వీటు పంచిపెట్టారు. జొన్నవలసలో ఎంపిటిసి సభ్యులు రాజేష్‌బాబు ఆధ్వర్యాన పింఛన్లు పంపిణీ చేశారు.

21వ డివిజన్‌లో జరిగిన పింఛన్ల పంపిణీలో టిడిపి నాయకులు అవనాపు విజయ్, కాళ్ల గౌరీశంకర్, గాడు అప్పారావు, బొద్దల నర్సింగరావు, ప్రసాదుల లక్ష్మీవరప్రసాద్, రాజేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

గజపతినగరం అసెంబ్లీ నియోజకవర్గం గంట్యాడ మండల కేంద్రంలోనూ, బొండపల్లి మండలం గొట్లాంలోనూ పింఛను పంపిణీలో కలెక్టర్ అంబేద్కర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సచివాలయ సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులతో ఫించను మొత్తాల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాలేదని చెప్పారు. పింఛను దారులు ఎక్కడైనా అందుబాటులో లేని పక్షంలో మాత్రమే మరుసటిరోజు అందజేస్తామని తెలిపారు. ఇదిలా ఉండగా పలుచోట్ల సర్వర్లు మొరాయించడంతో పింఛన్ల పంపిణీ ఆలస్యమైంది. పింఛన్ల పంపిణీలో పలుచోట్ల సర్వర్లు మొరాయించడంతో ఆలస్యమైంది. చాలాసేపు సచివాలయం వద్ద వేచి ఉన్నారు. విజయనగరంలోని 55వ సచివాలయం పరిధిలో కొందరు సిబ్బంది సెలవులో ఉన్నందున పింఛన్ల పంపిణీ బాగా ఆలస్యమైంది.వైఎస్ఆర్ కాలనీలో కూడా సర్వరు పని చేయ క ఆలస్యమైంది.

గిరిజన సర్పంచ్‌పై చిన్నచూపు

శృంగవరపుకోట : ప్రభుత్వ పింఛన్ల పంపిణీలో గిరిజన సర్పంచ్ పట్ల వివక్షత చూపిస్తూ అవమానించిన సంఘటన మండలంలోని మూలబొడ్డవరలో సోమవారం చోటుచేసుకుంది. టిడిపి ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా పెంచిన పింఛన్ల పంపిణీని సోమవారం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించింది. ఇందులో భాగంగా మండలంలోని మూలబొడ్డవర సర్పంచ్ దేవాపురపు మీనాను పంపిణీ కార్యక్రమానికి పిలిచి ఏమాత్రమూ విలువ నీయకుండా ఘోరంగా అవమానించారని గిరిజన సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయమై సర్పంచ్ మీనా మాట్లాడుతూ. ఈ ప్రాంతం నాయకులకు గిరిజనులంటే ఎప్పుడూ చిన్న చూపేనని ఆవేదన వ్యక్తంచేశారు. అజమాయిషీ చెలాయిస్తూ గిరిజనులు వారి చెప్పుచేతల్లోనే ఉండాలని భావిస్తుంటారని వాపోయారు. ఈ విషయంపై ఎంపిడిఒ, జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని ఆమె తెలిపారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నుకోబడిన సర్పంచ్‌ను పక్కన పెట్టి అనధికార వ్యక్తులతో పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారని ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు జె.గౌరీష్, మల్లేష్, అప్పారావు ఆగ్రహం వ్యక్తంచేశారు. గిరిజన మహిళా సర్పంచ్‌పై అధికారులు, ప్రజాప్రతినిధులు చిన్నచూపు చూడటం దారుణమని ఖండించారు. బొడ్డవరలో రాజు చెబితేనే వినాలా?, లేకపోతే లేదు? అన్న చందంగా వ్యవహరిస్తున్న తీరు అన్యాయమన్నారు.

పసుపుమయమైన పింఛన్ల పంపిణీ

టిడిపి నాయకులతో అందజేత

జామి : ప్రభుత్వ పింఛన్ల పంపిణీ కార్యక్రమం పసుపుమయమైంది. అధికార పార్టీ నాయకులు, కార్యకర్తలతో అధికారులు పింఛన్లు పంపిణీ చేశారు. సహజంగా అధికారులు, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా లబ్ధిదారులకు పింఛన్లు అందించడం ఆనవాయితీ. గత ప్రభుత్వంలో వాలంటీర్లతో ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందజేశారు. కొత్త ప్రభుత్వం కావడంతో ఎన్నికల హామీ అమల్లో భాగంగా పింఛను పెంపు అమలు చేసిన సందర్భంగా ప్రారంభోత్సవం అట్టహాసంగా చేపట్టారు.

జామి మండలంలో 9,297 మందికి సుమారు రూ.6.50 కోట్ల వరకు పింఛను నగదు అందజేయాలి. అయితే ప్రభుత్వం సచివాలయ సిబ్బందితో పింఛన్లు పంపిణీ చేస్తున్నట్లు చెప్పింది. కానీ అధికారులే నేరుగా టిడిపి నాయకులు, కార్యకర్తలు చేతుల మీదుగా పింఛన్లు అందజేశారు. జామి గ్రామంలో సోమవారం అన్ని చోట్లా ఇదే పరిస్థితి కనిపించింది. కొన్ని గ్రామాల్లో స్థానిక ప్రజాప్రతినిధులతో ఒకటి, రెండు పింఛన్లు అందజేసి, మిగిలిన పింఛనుదారులకు టిడిపి కార్యకర్తలతో పింఛను సొమ్ము అందజేశారు.

సర్వర్ పాట్లు

తెల్లవారింటికి ఇంటికి వచ్చి సచివాలయ సిబ్బంది పింఛను సొమ్ము అందజేస్తారని ఆశించిన లబ్ధిదారులకు సర్వర్ నిరాశ మిగిల్చింది. ఉదయం 9.30 గంటల నుంచి మండలంలో సర్వర్ పనిచేయ లేదు. దీంతో లబ్ధిదారులు సిబ్బంది చుట్టూ తిరిగిన పరిస్థితి నెలకొంది. సిగ్నల్ కోసం సిబ్బంది కూడా నానా ఇబ్బంది పడ్డారు. ఇలా మధ్యాహ్నానికి మండలంలో 60 శాతం పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపిడిఒ తిరుమలరావు తెలిపారు. అయితే టిడిపి నాయకుల చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ వ్యవహారంపై వివరణ కోరగా, తన దృష్టికి రాలేదని దాటవేశారు.


నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు, ఆటో కార్మికులు

బిఎన్ఎస్ చట్టాన్ని రద్దుచేయాలి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్
డ్రైవర్లను క్రిమినల్స్‌ను చేస్తూ ఐదేళ్ల జైలు శిక్ష పడే విధంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భారత న్యాయ సంహిత చట్టం 106 (1,2) లను తక్షణమే నిలిపివేయాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎ. జగన్మోహన్‌రావు డిమాండ్ చేశారు. స్థానిక కోట జంక్షన్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు బిఎన్ఎస్ చట్టాన్ని నిలిపి వేస్తున్నట్లు మోడీ ప్రకటించి , 3 వ సారి అధికారంలోకి రాగానే జూలై 1 నుంచి అమలు చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. నూటికి 90శాతం మంది రవాణా రంగంలో ఓనర్ కమ్ డ్రైవర్ గా సొంత వాహనాలు నడుపుతున్నారని, వారందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని దశాబ్ద కాలంగా పోరాడుతుంటే స్పందించని మోడీ డ్రైవర్లను క్రిమినల్స్ చేసే చట్టం మాత్రం సంఘాలు, సంస్థలు అభిప్రాయం తెలుసుకోకుండా అమలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ చట్టాన్ని అమలు చేయకుండా నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి బి. రమణ, ఉపాధ్యక్షులు త్రినాథ్, ఆటో యూనియన్ నాయకులు శ్రీను, నర్సింగరావు , తిరుపతి, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల నిరసనలు

రామభద్రపురం : కేంద్ర ప్రభుత్వం జులై నుంచి అమలు చేస్తున్న భారత న్యాయ సంహిత చట్టాన్ని రద్దు చేయాలని సోమవారం స్థానిక మూడు రోడ్ల జంక్షన్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ఆటో కార్మికులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకరరావు, మండల కార్యదర్శి బలస శ్రీను మాట్లాడుతూ ఐపిసి బదులు బిఎన్ఎస్ అమలు చేయడం దారుణమన్నారు. బిఎన్ఎస్ చట్టం అమలు చేస్తే ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగి, ఎవరైనా మరణిస్తే డ్రైవర్ తప్పు లేనప్పటికీ కేసు నమోదైతే మూడేళ్ల నుంచి ఏడేళ్ల వరకు జైలు శిక్ష పడుతుందన్నారు. ప్రమాదాలపై నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదికను పరిశీలిస్తే ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్లే ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలుస్తోందన్నారు. హైవేల పక్కన మద్యం దుకాణాలు ఏర్పాటు చేయడం చట్ట విరుద్ధమైనా, రాష్ట్ర, జాతీయ రహదారుల పక్కనే ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. మోడీ తెచ్చిన క్రిమినల్ చట్టాలను ఆపాలని తమిళనాడు, బెంగాల్, కేరళ ప్రభుత్వాలు కేంద్రానికి లేఖ రాశాయన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కూడా కేంద్రానికి లేఖ రాయాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే రవాణా రంగ సమ్మె చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు చొక్కాపు లోకేష్, సవరాల అప్పారావు, రాంబారికి రామకృష్ణ, ఆటో కార్మికులు పాల్గొన్నారు.

స్కేటింగ్‌లో షాకేర్‌కు సిల్వర్ మెడల్

విజయనగరం టౌన్ : నగరంలోని నారాయణ పాఠశాలలో 6వ తరగతి చదువు తున్న షేక్ షాకేర్ విశాఖపట్టణంలో జరిగిన జోనల్ లెవల్ స్కేటింగ్ పోటీలలో సిల్వర్, రెండు బ్రాంజ్ మెడల్స్ సాధించాడు. ఈ సందర్భంగా విద్యార్థిని పాఠశాల హెచ్‌ఎం ప్రభావతిదేవి, కో ఆర్డినేటర్ జయవెంకట్ అభినందించారు.

నేడు మంత్రి శ్రీనివాస్ పర్యటన

విజయనగరం కోట : రాష్ట్ర చిన్న తరహా పరిశ్రమల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మంగళవారం జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 9 గంటలకు తాటిపూడి జలాశయం నుంచి సాగునీటిని విడుదల చేసే కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం గంట్యాడ మండలం బుడతనాపల్లిలో విద్యార్థులకు కిట్లు పంపిణీ చేస్తారు.



టోల్ ప్లాజా వద్ద నిరసన తెలుపుతున్న ప్రజలు, మద్దతుగా పాల్గొన్న ఎమ్మెల్సీ రఘువర్మ

టోల్ ప్లాజా వద్దని నిరసన

ప్రజాశక్తి- డెంకాడ
జొన్నాడ దగ్గర ఏర్పాటు చేసిన టోల్ ప్లాజాని వ్యతిరేకిస్తూ సోమవారం జిల్లా పౌర వేదిక ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. టోల్ ప్లాజా ముందు బైటాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రఘువర్మ మాట్లాడుతూ ఎక్కడికక్కడ టోల్ ప్లాజాలు ఏర్పాటు చేసి ప్రజలపై భారాలు వేస్తున్నారన్నారు. ఇక్కడ అవసరం లేకపోయినా టోల్ ప్లాజా ఎందుకు వేస్తున్నారని ప్రశ్నించారు. వెంటనే టోల్‌ప్లాజా నిర్మాణ పనులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన టోల్ ప్లాజాను ఎత్తివేయాలని లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షులు బీశెట్టి బాబ్జి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు రొంగలి పోతన్న, పౌర వేదిక కార్యదర్శి జలంత్రి రామచంద్రరాజు, వేదిక ఉపాధ్యక్షుడు పిడకల ప్రభాకరరావు, మానవ హక్కుల సంఘం ప్రతినిధి అచ్చిరెడ్డి, చెరువుల పరిరక్షణ సమితి ప్రతినిధి ఈశ్వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యసేవలు అందించాలి



రక్తదాతలను అభినందిస్తున్న జెసి రాజు, తదితరులు

ప్రజాశక్తి-బొబ్బిలి
వైద్యులు నాణ్యమైన వైద్యసేవలు అందించాలని రోటరీ డిస్ట్రిక్ట్‌ఛైర్మన్ జెసి రాజు అన్నారు. సోమవారం వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్యులను సత్కరించే కార్యక్రమాన్ని క్లబ్ ప్రెసిడెంట్ శ్రీనివాసన్ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులకు పట్టు కండువాలు వేసి పుష్ప గుచ్ఛాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. సత్కరించిన వారిలో డాక్టర్ రామ్‌నరేష్, కంటివైద్య నిపుణులు డాక్టర్ అప్పారావు, భారతి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ దివాకర్ బాబు, డాక్టర్ అభినయ్, డాక్టర్ హరి జగన్, డాక్టర్ రామ్ కుమార్, డాక్టర్ మౌనిక, డాక్టర్ శ్రీకాంత్ ఉన్నారు.

రక్తదాన శిబిరం విజయవంతం

రోటరీ నూతన సంవత్సరం ప్రారంభం, వైద్యుల దినోత్సవం సందర్భంగా రోటరీ ఆధ్వర్యంలో ఎస్ఆర్ఐ హాస్పిటల్ లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. గోకుల్ ఫార్మసీ విద్యార్థులు, మాతృభూమి సేవాసంఘం రోటరీ సభ్యులు రక్త దానంలో పాల్గొన్నారు.

శృంగవరపుకోట : జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా మండలంలోని భవాని నగర్ వద్దనున్న డాక్టర్ వరలక్ష్మి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ఏరియా ఆస్పత్రి ఇన్‌ఛార్జి ఉషారాణిని సత్కరించారు. వైద్యులకు, ఆసుపత్రి సిబ్బందికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉషారాణి మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసు నుండే తమ జీవిత లక్ష్యాలను ఏర్పరుచుకొని దానికి అనుగుణంగా సరైన ప్రణాళికా బద్ధంగా అడుగులు వేయాలని సూచించారు. సమాజానికి సేవ చేసిన వైద్యుల గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు వారు స్వయంగా తయారు చేసిన గ్రీటింగ్ కార్డులను వైద్యులకు అందించారు.

ఎస్‌టి కమిషన్ కార్యాలయంలో డాక్టర్స్ డే

విజయనగరం : జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా ఎస్‌టి కమిషన్ క్యాంప్ కార్యాలయంలో డాక్టర్స్ డే వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా భారత రత్న డాక్టర్ బిసి రాయ్ చిత్రపటానికి కమిషన్ ఛైర్మన్ డాక్టర్ డివిజి శంకర్రావు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యాలయ సిబ్బంది, పలువురు ఆదివాసీ సంఘాల నాయకులు హాజరై డాక్టర్ శంకరరావుకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన ఎయిమ్స్ మంగళగిరి పిజి విద్యార్థి డాక్టర్ గాయత్రితో పాటు కేక్‌కట్ చేసి అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 139 వినతులు

అధికారులు సమయ పాలన పాటించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-విజయనగరం కోట
అధికారులు ప్రభుత్వానికి, ప్రజలకు జవబుదారీతనంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ తెలిపారు. వినతుల పరిష్కారంలో ఖచ్చితమైన సమాచారం తో వాస్తవాలతో కూడిన సమాధానాలను అందించాలని పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజా వినతుల పరిష్కార వ్యవస్థకు వివిధ సమస్యలపై ప్రజల నుండి వినతులను కలెక్టర్ స్వీకరించారు. వివిధ సమస్యలపై 139 వినతులు అందాయి. ఈసందర్భంగా అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు పై స్థాయి నుండి క్రింది స్థాయి వరకు సమయ పాలన పాటిస్తూ క్రమశిక్షణతో, బాధ్యతగా పని చేయాలని సూచించారు. అధికారులు కలెక్టర్ అనుమతి లేకుండా ప్రధాన కేంద్రం విడిచి వెళ్ళడం గాని, సెలవుపై వెళ్లడం గాని చేయరాదని తెలిపారు. అధికారుల ఇతర సమావేశాలకు వెళ్లాల్సిఉన్నా కలెక్టర్ అనుమతి తప్పనిసరి అని ఆదేశించారు. వారం లో 5 రోజులు తప్పనిసరిగా క్షేత్ర స్థాయి లో పర్యటించాలన్నారు. వినతులను గడువు లోపలే పరిష్కరించాల తెలిపారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ కార్తీక్, డిఆర్ఒ ఎస్‌డి అనిత, ఆర్‌డిఒ సూర్యకళ, డిప్యూటీ కలెక్టర్లు మురళీకృష్ణ, రాజేశ్వరి, ప్రమీల, నూకరాజు తదితరులు వినతులు స్వీకరించారు.


అర్జీలను పరిశీలిస్తున్న కలెక్టర్ బిఆర్ అంబేద్కర్

మా బడి మా ఊరును కాపాడండి

మా ఊరు మా బడిని కాపాడండి అని ఊడుకులపేట గ్రామ ప్రజలు కోరారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు ఆ గ్రామస్తులు వినతి అందజేశారు. అనంతరం కలెక్టరేట్ గేటు వద్ద నిరసన తెలిపారు. అనంతరం వారు కాళ్లకు కవర్లు కట్టుకొని మాట్లాడుతూ ఊడుకులపేటలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వర్షపు నీటి వలన మునిగిపోతోందని, ఈ స్కూలు పక్కనే ఉన్న గెడ్డనీరు వలన స్కూల్లోకి నీరు వెళ్లిపోయి ఈ పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. విజయనగరం నుంచి కుమిలి వెళ్లే రోడ్డులో తమ గ్రామం వద్ద ఆర్ అండ్‌బి తారు రోడ్డు పైపులైను మట్టితో పూడ్చుకు పోవటంతో కొండవాగు నుంచి వస్తున్న వర్షపునీరు నేరుగా కల్వర్టు మీద నుండి గ్రామంలోకి వచ్చేస్తోందని తెలిపారు.దీంతో గ్రామస్తులు, మూగజీవులు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని అన్నారు. పిల్లలు బడికి వెళ్లాలంటేనే భయపడుతున్నారని చెప్పారు. వెంటనే అధికారులు స్పందించి తమ బడిని, గ్రామాన్ని కాపాడాలని కోరారు.

రోడ్డు సౌకర్యం కల్పించాలి

వేపాడ : మండలంలోని సింగరాయి నుంచి ఆతవ మీదుగా బానాది గ్రామానికి మెటల్ రోడ్డు సౌకర్యం కల్పించాలని సామాజిక కార్యకర్త రిక్కి అప్పారావు.. కలెక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను కోరారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా వేదిక (స్పందన)లో కలెక్టర్‌ను కలిసి వినతి అందించారు. బానాది గ్రామం వద్దనున్న గెడ్డ వల్ల ఐదు గ్రామాల ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఇక్కడ మినీ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని విజ్ఞప్తిచేశారు. సింగరాయి గ్రామంలో దళితులకు శ్మశానవాటిక లేక ఇబ్బందులు పడుతున్నారని రిక్కి అప్పారావు.. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. చెరువులో దహన సంస్కారాలు నిర్వహిస్తున్నారని, వర్షం వస్తే గట్టుపైనే అంత్యక్రియలు నిర్వహించాల్సి వస్తోందని తెలిపారు. ఎస్‌సి కార్పొరేషన్ ద్వారా షెడ్, బోరు ఏర్పాటుచేయాలని విన్నవించారు. వెంటనే కలెక్టర్ అంబేద్కర్ సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత శాఖల అధికారులకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

తొలగించిన ఆర్‌టిసి కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

విజయనగరం టౌన్ : ఎస్.కోట ఆర్టీసి డిపో గ్యారేజీలో పని చేస్తున్న ఇద్దరు కార్మికులకు ఎటువంటి నోటీసూ ఇవ్వకుండా తొలగించిన డిపో మేనేజర్ ను సస్పెండ్ చేయాలని, తొలగించిన కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఎస్. కోట డిపో గ్యారేజీలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో మెకానిక్ లుగా పనిచేస్తున్న పోలినాయుడు, సతీష్ ఒక్కొక్కరూ ఆరు బస్సులకు పని చేయాలని మేమేజర్ ఒత్తిడి చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం ఆరు బస్సులకు ఒక మెకానిక్ చేయడం విరుద్ధమని, తమ వేతనాలు చాలడం లేదని, పెంచాలని కోరితే మేనేజర్ బెదిరించడంతో పాటు విధుల నుంచి తొలగించారని తెలిపారు. ప్రశ్నిస్తే బదిలీ చేస్తానని కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారన్నారు. తక్షణమే కలెక్టర్ కలుగుచేసుకుని కార్మికులకు న్యాయం చేయాలని కోరారు.

నారాయణ పాఠశాలను సీజ్ చేయాలి : ఎస్ఎఫ్ఐ

విజయనగరంటౌన్ : నగరంలోని ప్రదీప్‌నగర్‌లో కొత్తగా నారాయణ సిబిఎస్ఇ పాఠశాల పేరుతో అసంపూర్ణ భవనాన్ని నిర్మించి, అనుమతులు లేకుండా తరగతులు నిర్వహిస్తున్నారని, ఆ పాఠశాలను తక్షణమే సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్‌కు వినతినిచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వెంకటేష్ మాట్లాడుతూ నారాయణ సిబిఎస్ఇ పాఠశాల ఎటువంటి వసతులు లేకుండా పేకమేడలా నిర్మించారని, ఏ క్షణాన కూలుతుందో తెలియని పరిస్థితుల్లో భవనం ఉందని తెలిపారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు భయపడుతున్నా, ఎస్ఎఫ్ఐ హెచ్చరిస్తున్న వీటిని బేఖాతరు చేస్తూ నారాయణ పాఠశాల యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ తరగతులు ప్రారంభించి ఒదని తెలిపారు. నారాయణ పాఠశాల ఇన్ని అక్రమాలు చేస్తుంటే డిఇఒ ఇప్పటివరకు పాఠశాలను సందర్శించకపోవడం, చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే అనుమానాలకు తావిస్తుందని దుయ్యబట్టారు. తక్షణమే నారాయణ పాఠశాలను సీజ్ చేయాలని కోరారు. బొబ్బిలిలో పుస్తకాల వ్యాపారానికి సహకరిస్తున్న బొబ్బిలి డిప్యూటీ డిఇఒపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జె.రవి కుమార్, సహాయ కార్యదర్శి పి. రమేష్, నాయకులు దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వినతులకు తక్షణ పరిష్కారం : ఎస్‌పి

విజయనగరం కోట : ప్రజల నుంచి వచ్చిన వినతుల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఎస్‌పి ఎం.దీపిక ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించేందుకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన 43 మంది తమ సమస్యలపై వినతులు ఇచ్చారు. ఫిర్యాదులపై విచారణ చేపట్టి, ఏడు రోజుల్లో చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఎస్‌పి సూచించారు. కార్యక్రమంలో ఎఎస్‌పి అస్మా ఫర్హీన్, డిటిసి డిఎస్‌పి ఎం.వీరకుమార్, డిసిఆర్‌బి సిఐ జె.మురళి, ఎస్‌బి సిఐ నర్సింహమూర్తి పాల్గొన్నారు

చట్టాలపై అవగాహన

ఈనెల 1 నుండి దేశంలో అమలుకానున్న భారతీయ నాగరిక సురక్ష సంహిత, భారతీయ న్యాయ సంహిత చట్టాల పట్ల ఎస్‌పి ఎం.దీపిక అవగాహన కల్పించారు. వాటి ప్రతులను అందజేశారు.

ఆగస్టు 31 వరకు స్టాప్ డయేరియా

ప్రజాశక్తి-విజయనగరంకోట
అతిసార వ్యాధిని అరికట్టేందుకు సోమవారం నుంచి ఆగస్టు 31 వరకు స్టాప్ డయేరియా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ బిఆర్ అంబేద్కర్ చెప్పారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్ సమావేశ మందిరంలో విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతిరాజుతో కలిసి సోమవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమ పోస్టర్లను ఆవిష్కరించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, జింక్ టాబ్లెట్ల పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ, జిల్లాలో అతిసార వ్యాధిని అదుపుచేసేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టనున్నట్లు ప్రకటించారు. జిల్లాలో 5 ఏళ్లలోపు ఉన్న సుమారు లక్షా,35వేల మంది పిల్లలందరికీ ఉచితంగా రెండు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, 14 జింకు మాత్రలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. అవగాహన ద్వారానే ఈ వ్యాధిని అరికట్టవచ్చునని, జిల్లా వ్యాప్తంగా విస్తత అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. జిల్లాలో ఎక్కడా తాగునీరు కలుషితం అవ్వకుండా చూడాలని, రక్షిత నీటిని సరఫరా చేయాలని కలెక్టర్ కోరారు. ఎమ్మెల్యే అదితి గజపతిరాజు మాట్లాడుతూ, అపారిశుధ్యం, అపరిశుభ్రత వల్లే డయేరియా లాంటి వివిధ రకాల వ్యాధులు ప్రభలుతాయని పేర్కొన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని కోరారు. కార్యక్రమంలో డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ ఎస్.భాస్కరరావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ గౌరీశంకర్, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ సూర్యనారాయణ, డిఐఒ డాక్టర్ అచ్చుతకుమారి, ఆరోగ్యశ్రీ సమన్వయకర్త డాక్టర్ అప్పలరాజు, మలేరియా అధికారి మణి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఉమాశంకర్, డిప్యూటీ సిఇఒ రాజ్‌కుమార్, డిఇఒ ప్రేమ్‌కుమార్, మెప్మా పీడీ సుధాకరరావు, డ్వామా పీడీ ఉమాపరమేశ్వరి, మత్స్యశాఖ డిడి నిర్మలాదేవి, సాంఘిక సంక్షేమాధికారి రాంగోపాల్, వైద్యులు, సిబ్బంది, పాల్గొన్నారు.

జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎన్నిక

ప్రజాశక్తి-విజయనగరం టౌన్
విజయనగరం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ నూతన కమిటీ సోమవారం ఎన్నికైంది. అధ్యక్ష కార్యదర్శులుగా కెఎ నాయుడు, నున్న.సురేష్, గౌరవాధ్యక్షులుగా ద్వారపు రెడ్డి జగదీష్, ఛైర్మన్‌గా ఇందుకూరి రాఘురాజు ఎన్నికయ్యారు. సోమవారం స్థానిక ఇండోర్ స్టేడియంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో నూతన జిల్లా కమిటీని 25 మందితో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ జిల్లాలో బ్యాడ్మింటన్‌కు రోజు రోజుకూ ఆదరణ పెరుగుతోందన్నారు. జిల్లాలో బ్యాడ్మింటన్ అభివృద్ధికి, జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడాకారులను తయారు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు.

ద్వారపూడిలో కమ్యూనిటీ హాల్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయనగరంకోట

మండలంలోని ద్వారపూడి గ్రామంలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ భవనాన్ని ఎమ్మెల్యే పి.అదితి విజయలక్ష్మి గజపతిరాజు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామానికి తొలిసారి వచ్చిన ఎమ్మెల్యేకు నాయకులు, గ్రామస్తులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇక్కడ సర్పంచ్, వార్డు సభ్యులు ఉన్నప్పటికీ గత ప్రభుత్వం ఎటువంటి అభివృద్ధి పనులు చేయకపోవడం చూసి కోర్టు ద్వారా వారి హక్కులను తెచ్చుకున్నామని తెలిపారు. గ్రామాన్ని దత్తత తీసుకొని ఆదర్శ గ్రామంగా అశోక్‌గజపతిరాజు అభివృద్ధి చేశారని తెలిపారు. తన తండ్రి బాటలోనే నడుస్తూ ఈ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ వై.ఆదిలక్ష్మి, మాజీ సర్పంచ్ వై.శ్రీనివాసరావు, బొద్దల నర్సింగరావు, శ్రీనివాసరాజు, ఎం.సూరిబాబు, రామానుజులు, ఆర్. అప్పలనాయుడు, బివిపి.రాజు, రాజేష్ బాబు, గంటా పోలినాయుడు, వేదలపు శ్రీనివాసరావు, అవనాపు విజయ్ పిల్లా విజయ్ కుమార్, గాదు అప్పారావు, ఎంపిడిఒ, తహశీల్దార్, ఎఇ, జెఇ పాల్గొన్నారు.

పౌరసరఫరాల గోడౌన్ తనిఖీ

భోగాపురం : స్థానిక పౌరసరఫరాల గోడౌన్‌ను ఆర్‌డిఒ సూర్యకుమారి సోమవారం తనిఖీ చేశారు. రికార్డులో ఉన్న సరుకులకు గోడౌన్ లో నిల్వ ఉన్న సరుకులకు ఉన్న వ్యత్యాసాన్ని పరిశీలించారు. అలాగే రేషన్ డిపోలకు పంపిణీ చేసిన సరుకుల వివరాలను పరిశీలించారు. గోడౌన్ ఇంచార్జ్ స్వర్ణ సరుకులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. తహశీల్దార్ శ్యాం ప్రసాద్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

వంగర : చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని హెడ్‌కానిస్టేబుల్ నాయుడు, డి రాములు అన్నారు. ఈ మేరకు ప్రభుత్వం అమలు చేసిన కొత్త చట్టాలపై ప్రజలకు వంగర పోలీస్ స్టేషన్‌లో అవగాహన కల్పించారు. అనంతరం చట్టాల యొక్క బుక్‌ను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

సీతం కళాశాల బిబిఎ విద్యార్థులకు సత్కారం

విజయనగరం : ఎయు బిబిఎ డిగ్రీలో ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించిన సీతం కళాశాలకు చెందిన కె.రమ్యశ్రీ,ఊర్మిళ దేవి గిరిజన యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ కట్టమని సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ పేదరికం చదువుకు అడ్డు కాదని, పట్టుదల, నైపుణ్యంతో ఏదైనా సాధించవచ్చునని అన్నారు. కార్యక్రమంలో సీతం కళాశాల డైరెక్టర్ మజ్జి శశి భూషణ రావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

4న విద్యాసంస్థల బంద్

శృంగవరపుకోట : ఈ నెల 4న నిర్వహించే దేశవ్యాప్త విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ మండల కమిటీ పిలుపునిచ్చింది. సోమవారం ప్రభుత్వ జూనియర్ కాలేజ్ వద్ద బంద్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కె.రమేష్ మాట్లాడుతూ ఎన్‌టిఎ సంస్థను రద్దు చేయాలని, నీట్ స్కామ్‌పై సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని కోరారు. దీనిపై చేపట్టే బంద్‌ను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు చరణ్, చైతన్య, మండల గర్ల్స్ కన్వీనర్ భారతి, రవి పాల్గొన్నారు.

ఫీల్డ్‌అసిస్టెంట్‌పై ఫిర్యాదు

తెర్లాం : మండలంలో చీకటిపేట ఉపాధి హామీ ఫీల్డ్‌అసిస్టెంట్‌పై ఆ గ్రామానికి చెందిన కొంతమంది గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై విచారణ చేపడతామని ఎంపిడిఒ బి.మధుసూదన్‌రావు తెలిపారు.

విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

శృంగవరపుకోట : వాసవి క్లబ్, వనిత విభాగం సంయుక్తంగా మండలంలోని లచ్చంద్రపాలెం, మూల బొడ్డవర, అమ్మపాలెం ప్రాంతాల్లోని ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులకు సోమవారం పుస్తకాలు, స్టేషనరీ పంపిణీ చేశారు. కార్యక్రమంలో రీజనల్ చైర్మన్ బాలనాగు శ్రీనివాస్, వాసవి క్లబ్ బొడ్డవర అధ్యక్షులు కందుకూరి రమేష్, వనిత బొడ్డవర అధ్యక్షులు పూసర్ల కోటిరత్నం, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్‌బిఐ ఆవిర్భావ దినోత్సవం

రామభద్రపురం : ఎస్‌బిఐ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం స్థానిక బ్రాంచ్ ఆవరణలో ఖాతాదారుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ బి.హరీంద్ర మాట్లాడుతూ ఖాతాదారులకు మెరుగైన సేవలు అందజేయడమే లక్ష్యంగా అత్యున్నత ప్రమాణాలతో సిబ్బంది విధులు నిర్వహించడంతో ఎస్‌బిఐ ముందంజలో ఉందన్నారు. అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో సిబ్బంది కిరణ్ కుమార్, రమేష్, హరికృష్ణ, శ్రావణి, ధర్మారావు, బిసి పాయింట్ ప్రతినిధి పి.వి.సత్యారావు పాల్గొన్నారు.

బొత్సవి సిగ్గులేని మాటలు : గొంప

శృంగవరపుకోట : చంద్రబాబు గెలిచిన వెంటనే తొలి సంతకం చెప్పినట్లే డిఎస్‌సి నోటిఫికేషన్‌పై చేశారని, పోస్టుల సంఖ్య పెంచాలని బొత్స అనడం సిగ్గుచేటని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గొంప కృష్ణ అన్నారు. సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బొత్స కుటుంబంలో ఒక్కరు కూడా గెలవలేదని, అసెంబ్లీలో వైసిపికి ప్రతిపక్ష హోదా కూడా లేదని గుర్తుంచుకోవాలని అన్నారు. జగన్ పెంచిన వెయ్యి రూపాయలు పెన్షన్ ఇచ్చేందుకు ఐదేళ్లు పట్టిందని, చంద్రబాబు గెలిచిన నెల నుండే పెన్షన్లు ఇస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయవరపు చంద్రశేఖర్, నాయకులు జుత్తాడ రామసత్యం పాల్గొన్నారు.

శారదా కంపెనీలో విద్యుత్ ఫైర్ సేఫ్టీ వీక్

కొత్తవలస : జాతీయ విద్యుత్ సేఫ్టీ వీక్ కార్యక్రమాన్ని కంటకాపల్లి హైస్కూల్ లో శారదా కంపెనీ యజమాన్యం సోమవారం నిర్వహించింది. విద్యుత్‌శాఖ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ హైస్కూల్ విద్యార్థులకు విద్యుత్ వాడకం, ఫైర్ యాక్సిడెంట్‌పై అవగాహన కల్పించారు. విద్యుత్ ప్రమాదం జరిగినప్పుడు ఏ విధంగా మంటలు ఆర్పు చేయాలో సూచనలు సలహాలు అందించారు. కార్యక్రమంలో శారద కంపెనీ హెచ్‌ఆర్ డిజిఎం హెచ్. సన్యాసిరావు, ఇఎండ్ఐ ఎజిఎం వెంకటరావు, డిప్యూటీ మేనేజర్ నాగరాజు, హెచ్‌ఆర్ అసిస్టెంట్ మేనేజర్ హెచ్‌ఆర్ జి.శంకర్రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.


వంగరలో నేడు ప్రజా దర్బార్

వంగర : స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో మంగళవారం ఉదయం 9గంటలకు ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ సల్మాన్ రాజు తెలిపారు. ఎమ్మెల్యే పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని మండలంలో గల వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని ఆయన కోరారు.

ఘనంగా ఎమ్మెల్యే కిమిడి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి - చీపురుపల్లి

ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు జన్మదిన వేడుకలను టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణంలో వైభవంగా నిర్వహించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు నాలుగు మండలాలకు చెందిన నాయకుల, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేయడంతో పాటు కార్యకర్తలకు మిఠాయిలను పంచి పెట్టారు. అనంతరం చీపురుపల్లి కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేకపూజలను కళావెంకటరావు నిర్వహించారు. ఆలయ ఇఒ శ్రీనివాసరావు, ఆలయ ప్రధాన అర్చకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో విజయనగరం పార్లమెంటరీ నియోజకవర్గం అధ్యక్షులు కిమిడి నాగార్జున, నాలుగు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే కళా వెంకటరావును సన్మానిస్తున్న టిడిపి నాయకులు


బాడంగి: పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బేబినాయన


గరివిడి : బిజెపాలెంలో వృద్ధురాలికి పింఛను అందజేస్తున్న ఎమ్మెల్యే కళా వెంకటరావు


భోగాపురం : సవరవల్లిలో పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే మాధవి, బంగార్రాజు

అట్టహాసంగా పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి విలేకర్ల బృందం

బొబ్బిలి పట్టణంలోని 17వ వార్డులో ఎమ్మెల్యే బేబినాయన పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు రాంబార్కి శరత్, కౌన్సిలర్ బి.శ్రీదేవి, నాయకులు కె.బంగారురాజు, మున్సిపల్ కమిషనర్ ఎల్.రామలక్ష్మి పాల్గొన్నారు. దిబ్బగుడ్డివలసలో ప్రభుత్వం పెంచిన పింఛన్లను ఎమ్మెల్యే బేబినాయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సత్యనారాయణ ఎంపిటిసి సభ్యులు నాగరాజు పాల్గొన్నారు. **బాడంగి :** మండలంలోని కోడూరు, బాడంగి గ్రామాల్లో పెంచిన పింఛన్లను ఎమ్మెల్యే బేబినాయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్‌పి సిఇఒ శ్రీధర్‌రాజు, మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు, టిడిపి నాయకులు కొల్లి అప్పలనాయుడు, మరిపి రమేష్, గోవింద్, వైస్ ఎంపిపి భాస్కర్‌రావు, ఎంపిటిసి శ్రీను, ఎంపిడిఒ ఆంజనేయులు, బొంతు త్రినాథ్, సత్యం పాల్గొన్నారు. **తెర్లాం :** మండలంలోని తెర్లాం, వెలగవలస, కూనాయవలస గ్రామాల్లో ఎమ్మెల్యే బేబినాయన పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తెంటు రాజా, టిడిపి మండల అధ్యక్షులు ఎస్.వెంకట్ నాయుడు, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి ఎన్.వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ శశి భూషణ్ రావు పాల్గొన్నారు. **రామభద్రపురం :** కొట్టక్కి, ఆరికతోట గ్రామాల్లో పింఛన్లను ఎమ్మెల్యే బేబినాయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల రామకృష్ణ, నాయకులు పల్లా చంద్రరావు, కర్రోతు తిరుపతిరావు, సంగిరెడ్డి ప్రసాద్, బేత స్వామినాయుడు, తదితరులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట : మండలంలో పెంచిన పింఛన్ల పంపిణీని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి ప్రారంభించారు. **వేపాడ :** మండలంలోని సోంపురం, పాటూరు, బొద్దాం గ్రామాల్లో ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పింఛన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గొంప వెంకటరావు, ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, నాయకులు పాల్గొన్నారు. **కొత్తవలస :** పెంచిన పింఛన్లను ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు గొరపల్లి రాము, గొరపల్లి సుజాత, బొబ్బిలి అప్పారావు, కోరుపోలు అప్పారావు, మూర్యారి తాత పాల్గొన్నారు.

బొండపల్లి : మండలంలో ఒంపల్లిలో పింఛన్ల పంపిణీని గంట్యాడ మాజీ ఎంపిపి కొండపల్లి కొండలరావు ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు పాలాభిషేకం చేశారు.

సంతకవిటి : సంతకవిటిలో సోమవారం ఎమ్మెల్యే కోండ్రు మురళీ పింఛన్లను పంపిణీ చేశారు. టిడిపి మండల అధ్యక్షులు గట్టి భాను, వల్లూరు గణేష్, ఎంపిడిఒ, కార్యకర్తలు పాల్గొన్నారు. **డెంకాడ:** మండలంలోని అక్కివరం గ్రామంలో ఎమ్మెల్యే లోకం మాధవి ఇంటింటికీ వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. పెదతాడివాడలో పంపిణీ కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కంది చంద్రశేఖర రావు, పల్లె భాస్కర్ రావు, కలిదిండి పాణీరాజు, కంది సూర్యనారాయణ, పతివాడ అప్పలనారాయణ తదితరులు పాల్గొన్నారు. డి. తాళ్లవలసలో ఎంపిపి బంటుపల్లి వాసుదేవరావు పింఛన్లను పంపిణీ చేశారు.

నెల్లిమర్ల: నెల్లిమర్ల నగర పంచాయతీలో నెల్లిమర్ల, చీపురుపల్లి నియోజకవర్గ ఇంఛార్జులు కర్రోతు బంగార్రాజు, కిమిడి నాగార్జున, మండల అధ్యక్షులు ఆనంద్‌కుమార్, అధికార ప్రతినిధి గేదెల రాజారావు చేతులు మీదుగా పింఛన్లను పంపిణీ చేశారు. టిడిపి రాష్ట్ర పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ ఛైర్‌పర్సన్ బంగారు సరోజినీ, తహశీల్దార్ ధర్మరాజు, ఎంపిడిఒ రామారావు, నాయకులు అవనాపు సత్యనారాయణ, నల్లి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు. **మెరక ముడిదాం :** మండలంలో తొలిరోజు పింఛన్ల పంపిణీ 90 శాతం పూర్తయిందని ఎంపిడిఒ పావని తెలిపారు. వైస్ ఎంపిపి కందుల పార్వతి తనకు పింఛన్ల పంపిణీపై సమాచారం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

గరివిడి: మండలంలోని బిజెపాలెంలో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కళా వెంకటరావు పాల్గొన్నారు. కార్యక్రమంలో టిడిపి కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. **గుర్ల:** టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామమల్లిక్ నాయుడు గుర్ల గ్రామంలో పింఛన్లను పంపిణీ చేశారు. టిడిపి రాష్ట్ర బిసి సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్నె సన్యాసి నాయుడు, కిరణ్ కుమార్, టిడిపి మండల అధ్యక్షులు చలుమల మహేష్, కిలారి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

భోగాపురం: మండలంలోని సవరవల్లిలో నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి కర్రోతు బంగార్రాజుతో కలసి ఎమ్మెల్యే లోకం మాధవి పింఛన్ల పంపిణీ చేశారు. పోలిపల్లిలో టిడిపి మండల అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, భోగాపురంలో జనసేన పార్టీ నాయకులు కాకర్ల పూడి శ్రీనివాసరాజు చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ చేశారు. నాయకులు పల్లంట్ల జగదీష్, పళ్ళ రాంబాబు, బొడ్డ హరిబాబు, సంగం అప్పలసూరి గొడ్ల లక్ష్మణరావు, పసుపులేటి లోకేష్, మైలపల్లి నరసింహులు, అప్పలకొండ, గుండపు సూరిబాబు, న్యాయవాది సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.


శృంగవరపుకోట : పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి


బొండపల్లి : ఒంపల్లిలో పింఛన్లు అందజేస్తున్న మాజీ ఎంపిపి కొండపల్లి కొండలరావు


విజయనగరంకోట : బదుకొండపేటలో పింఛను అందిస్తున్న పాశి అప్పలనాయుడు

మున్సిపల్ కార్మికుల బకాయి జీతాలు చెల్లించండి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

నగర పాలక సంస్థ తాగునీటి పంపింగ్ విభాగంలో పనిచేస్తున్న కార్మికులకు వేతన బకాయిలు చెల్లించాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో కమిషనర్‌కు సోమవారం వినతినిచ్చారు. యూనియన్ నాయకులు ఎ.జగన్మోహన్, నారాయణరావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు. మేన్ ,మెటీరియల్ వేరు చేసి 70 మందిని ఆప్కాస్ లో చేర్చాలని విజ్ఞప్తి చేశారు.


కమిషనర్‌కు వినతినిస్తున్న యూనియన్ నాయకులు

ప్రజా వినతుల పరిష్కార వేదికకు 12 వినతులు

నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వినతుల పరిష్కార వ్యవస్థకు 12 వినతులు వచ్చాయి. నగరపాలక సంస్థ కమిషనర్ ఎంఎం నాయుడు వినతులు స్వీకరించారు. అనంతరం కమిషనర్ ఎంఎం నాయుడు మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో ఎసిపి అమ్మాజీ రావు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, వివిధ విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.



రక్తదానం చేస్తున్న ఎల్ఐసి ఉద్యోగులు

ఎల్ఐసి ఉద్యోగుల రక్తదానం

ప్రజాశక్తి- గరివిడి, విజయనగరంటౌన్

ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్, వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయాల్లో సోమవారం ఘనంగా జరిగాయి. గరివిడి, విజయనగరంలో నిర్వహించిన స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు విజయ వంతమయ్యాయి. విజయనగరం బ్రాంచిలో రక్తదాన శిబిరం, మెడికల్ క్యాంపు నిర్వహించారు. తిరుమల-మెడికవర్ ఆస్పత్రి ఎమ్‌డి డాక్టర్ తిరుమల ప్రసాద్, ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు జెసి నాయుడు పరిశీలించారు. ఎల్ఐసి ఉద్యోగులు, ఏజెంట్లు, అధికారులు రక్తదానం చేశారు. ఐసిఇయు విజయనగరం యూనిట్ అధ్యక్షులు పి.శ్రీనివాసరావు, కార్యదర్శి ఆర్.అప్పల నాయుడు, రిటైర్డు ఉద్యోగుల సంఘం నాయకులు ఎ.శ్రీనివాస్, ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. గరివిడిలో విజయనగరం ఎన్‌విఎన్ రక్తనిధి కేంద్రం బృందం సభ్యులు ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్, ఏజెంట్స్, స్థానిక రక్తదాతల నుంచి రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా గరివిడి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ విజయశ్రీ, ఐసిఐయు విజయనగరం రూరల్ ఉపాధ్యక్షుడు జి సిద్ధార్థ, గరివిడి బేస్ యూనిట్ కార్యదర్శి దత్తి వెంకటేష్, తదితరులు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలను కాపాడేందుకు రక్త నిల్వలు పెంపొందించడం అవసరమని, ఇందుకు ఇలాంటి స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు దోహదపడతాయని అన్నారు.సందర్భంగా సీనియర్ బ్రాంచ్ మేనేజర్ విజయశ్రీ, యూనియన్ ఉపాధ్యక్షులు సిద్దు, తదితరులను ఘనంగా సత్కరించారు.

'చలో ఢిల్లీ'ని విజయవంతం చేయాలి

ప్రజాశక్తి-బొబ్బిలి

ఇపిఎఫ్ పింఛనుదారులకు కనీస పింఛను రూ.9 వేలు ఇవ్వాలని ఆగస్టు 6, 7, 8న జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకరరావు, ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వి.శేషగిరి కోరారు. స్థానిక శ్రీలక్ష్మి శ్రీనివాస జ్యూట్ మిల్లు ఆవరణలో సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా 75 లక్షల మంది ఇపిఎఫ్ పింఛనుదారులకు మోడీ ప్రభుత్వం ద్రోహం చేస్తోందన్నారు. వివిధ రంగాల్లో పని చేస్తున్న కార్మికులు ప్రతినెలా పిఎఫ్ సొమ్ము దాచుకుంటే వారికి కేంద్ర ప్రభుత్వం చాలీచాలని పింఛను ఇస్తుందన్నారు. సామాజిక పింఛను రూ.4వేలు ఇస్తే, ఇపిఎఫ్ పింఛను రూ.వెయ్యి నుంచి రూ.2వేలు వరకు మాత్రమే ఇవ్వడం దుర్మార్గమన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఇపిఎఫ్ పింఛను రూ.9వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈనెల 10న తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నా చేస్తామన్నారు. కార్యక్రమంలో పత్తిగుల్ల కృష్ణ, భుజంగం, జి.రామారావు, తదితరులు పాల్గొన్నారు.

వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలి

అవగాహన ర్యాలీలో ఎమ్మెల్యే అదితి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే పూసపాటి ఆదితి విజయలక్ష్మి గజపతిరాజు అన్నారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయం నుండి కోట వరకు నిర్వహించిన స్టాప్ డయేరియా ర్యాలీని ఆమె ప్రారంభించారు. డయేరియా ప్రబలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించే పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త వహించాలన్నారు. ఐదేళ్లలోపు పిల్లలకు డయేరియా సోకే ప్రమాదం ఉందని అన్నారు. అందువల్ల ఎప్పటికప్పుడు చేతులను పరిశుభ్రంగా ఉంచుకొని డయేరియాను దరిచేరనీయకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో కమిషనర్ ఎంఎం నాయుడు, సహాయ కమిషనర్ సిహెచ్ తిరుమలరావు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి, ప్రజారోగ్య సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

అతిసార నుంచి పిల్లలను రక్షించుకోండి

ప్రజాశక్తి-కొత్తవలస

అతిసార ప్రబలకుండా పిల్లలను రక్షించుకోవాలని ఎంపిపి నీలంశెట్టి గోపమ్మ కోరారు. వియ్యంపేట సచివాలయంలో వైద్యాధికారి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో అతిసార నివారణ కార్యక్రమాన్ని సోమవారం ఎంపిపి నీలంశెట్టి గోపమ్మ, వియ్యంపేట సర్పంచ్ పులిబంటి రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ పిల్లలకు రోజులో మూడు లేదా అంత కంటే ఎక్కువ విరోచనాలు అయితే వెంటనే ఎఎన్ఎం, ఆశావర్కర్‌కి తెలియజేయాలన్నారు. చేతులు, పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. కార్యక్రమంలో పిహెచ్ఎన్ జగదాంబ, ఇఒ నరసింహారావు, హెచ్‌వి పద్మావతి, హెచ్ఎస్ ఈశ్వరరావు, పంచాయతీ సెక్రటరీ చంద్రకళ, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ఎఎన్ఎం భవాని, ఆశావర్కర్ వరలక్ష్మి పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంపిపి గోపమ్మ, వైద్యసిబ్బంది

వేపాడ : వేపాడ పిహెచ్‌సి వద్ద స్టాప్ డయేరియా వాల్‌పోస్టర్‌ను అధికారులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎ.ధరణి మాట్లాడుతూ ఈ నెల ఒకటో తేది నుంచి ఆగస్టు నెలాఖరు వరకు ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సేనాపతి అప్పారావు, ఎంపిడిఒ నిశ్చల, ఎంఇఒ పి.బాల భాస్కరరావు, ఇఒపిఆర్‌డి ఉమ పాల్గొన్నారు.

వ్యాధులపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి- గరివిడి

ఈనెల 6వన 'ప్రపంచ జునోసిస్' దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక పశువైద్య కళాశాలలో వారం రోజులు పాటు వ్యాధులపై అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ మక్కెన శ్రీను తెలిపారు. పశువైద్యకళాశాలలోని వెటర్నరీ పబ్లిక్ హెల్త్ అండ్ ఎపిడెమియాలజీ డిపార్టుమెంటు, వెటర్నరీ క్లినికల్ కాంప్లెక్స్ డిపార్టుమెంటు సౌజన్యంతో జునోసిస్ వ్యాధుల పై వారం రోజుల పాటు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.పలువురు శాస్త్రవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.

నాణ్యమైన విత్తనాలనే విక్రయించాలి

ప్రజాశక్తి-రామభద్రపురం

మండలంలో నకిలీ విత్తనాల అమ్మకం చేపడితే కఠిన చర్యలు చేపడతామని మండల వ్యవసాయాధికారి వి.వెంకటయ్య హెచ్చరించారు. మండల కేంద్రంలో ఉన్న పురుగు మందుల షాపులను సోమవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ షాపు ఎదుట ధరల పట్టిక, స్టాకు లభ్యత బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. రైతులకు విత్తనాలకు తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని సూచించారు. డీలర్లు ప్రతీరోజు స్టాక్ బుక్, రికార్డులు, నిల్వ సమానంగా ఉండేటట్టు చూసుకోవాలని తెలిపారు. విత్తనాల అమ్మకాల్లో మోసాలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. తనిఖీల్లో ఎఎఒ కొండలరావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.